# ఆంధ్రదేశ గ్రంథాలయ చరిత్ర-1934.

ఆర్యా! నమస్కారములు. ౧౯౩౪ సంవత్సరము జనవరి నెల ౧వ తేదీ మొదలు ౧౯౩౪వ సంవత్సరము డిశంబరు నెలాఖరువరకుగల సంవత్సరమునకు "ఆంధ్రదేశగ్రంథాలయముల చరిత్ర"ను తయారుచేయుటకై ఈ క్రింద వివరింపబడిన ప్రశ్నావళికి జవాబువ్రాసి వెంటనే తప్పక పంప ప్రార్థితులు. ప్రత్యేకముగా పఠనమందిరములుగా నున్న వాని చరిత్రను కూడ ఇందు వ్రాయునగును. మీగ్రంథాలయముయొక్క పటమును, మీగ్రంథాలయముయొక్క చరిత్రను—పుట్టినదాది ఇప్పటివరకును, వివరముగా వ్రాసి ఇందుతో జతపరచి పంపగోరెదను.

ధర్మాత్ములగు వారెందరో తమ గ్రంథములను, గ్రంథాలయములకు దానము చేయవలెనని ఆంధ్రదేశమందలి గ్రంథాలయముల పట్టికల నడుగుచుందురు. అట్టివారికి పంపుటకు ఈచరిత్ర అత్యంతావసరముగా కావలసియున్నది. కావున దీనిని ఈ నెలాఖరులోగా పంపగోరెదను.

ఆంధ్రదేశగ్రంథాలయసంఘము,<br>
బెజవాడ, ౫-౨-౧౯౩౫.

అయ్యంకి వేంకటరమణయ్య,<br>
కార్యదర్శి.

## ప్రశ్నావళి.

౧. జిల్లా తాలూకా గ్రామము

౨. గ్రంథాలయము లేక పఠనమందిరముపేరు.

౩. స్థాపన తేదీ లేక సంవత్సరము రిజిష్టరు చేయబడినదా? ఎట్లు?

౪. గ్రంథాలయము ఎవరిపరిపాలనలో నున్నది? (పంచాయతీబోర్డు లేక సంఘము)

౫. కార్యదర్శి అధ్యక్షుల పేర్లు

౬. సామాజికులు లేక చందాదారుల సంఖ్య మొత్తం పురుషులు స్త్రీలు బాలురు

౭. స్వంతభవన మున్న దాని ఖరీదు వివరములు

౮. సగటున ప్రతిదినము గ్రంథాలయము, లేక పఠన మందిరమునకు వచ్చువారి సంఖ్య

౯. ఈ సంవత్సరమున చదువబడిన గ్రంథముల సంఖ్య : 1 గ్రంథాలయమందు:<br>
2. ఇండ్లకు ఎరువచ్చినవి:

౧౦. గ్రంథాలయమందు ఈవత్సరము చేర్చిన గ్రంథములు

౧౧. గ్రంథాలయమందలి గ్రంథములు సంస్కృతము: ఆంధ్రము; ఇంగ్లీషు<br>
హిందీ: ఇతరములు:

౧౨. సర్వజనులను ఉచితముగా చదువనిచ్చెదరా?

౧౩. ఈ సంవత్సరమున దీని పక్షమున జరిగిన సభలు, ఉత్సవములు

౧౪. ఎవరు స్థాపించినది తెరచియుండుకాలము

౧౫. సాలుసరి ఆదాయము,—చందాలు, రు     పంచాయతీ, రు     జిల్లాబోర్డు రు
సహకార సంఘములు, రు     ప్రభుత్వము రు     ఇతరములు .
మూలధనము రు     సరసి రు

౧౬. సాలుసరి ఖర్చు: పత్రికలు     , గ్రంథములు రు     , ఇంటి అద్దె కిరా
మరామతు రు     సామాను     , గ్రంథాలయ సిబ్బంది, జీతము, రు
భవనములు     , ఉత్సవములు రు     , పాఠశాలలు రు
స్త్రీశాఖ రు     , బాలశాఖ రు     , ఇతరములు రు

సరసి రు     లు

౧౭. గ్రంథాలయమున వ్రాయబడు రిజిష్టరు వివరములు:—

౧౮. గ్రంథాలయ మందున్న సామాను మొదలగు వాని వివరములు:—

౧౯. పాఠశాలలు, గ్రంథపఠనము, బహుమతి, పరీక్షలు, పురాణపఠనము మొదలగు విద్యావిషయములు

౨౦. జయంతులు, వర్ధంతులు, పండుగలు, పర్వములు మొదలగు ఉత్సవములు

౨౧. స్త్రీశాఖ, బాలశాఖ, వ్యాయామశాఖ, సంచార గ్రంథాలయశాఖ, నాటకశాఖ మున్నగు శాఖలు; అవి నిర్వహించిన పనులు.

౨౨. చదువురానివారికి జ్ఞానము కలుగజేయుటకై అవలంబించిన ప్రత్యేక కార్యములు.

౨౩. గ్రంథముల పట్టికను అచ్చువేసిరా? విభాగ వివరము లేమి?

౨౪. గ్రామజనసంఖ్య, జనుల సామాన్యవృత్తులు, పరిశ్రమలు, వ్యాపారవిశేషములు, విద్యార్థుల సంఖ్య, పాఠశాలా సౌకర్యములు.

౨౫. ఇతర ముఖ్యవిషయములు.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమున ఈ గ్రంథాలయమును శాఖాసంఘముగా చేర్చుకొనకోరెదము.

తేది     కార్యదర్శి సంతకము.

సూచిక:—మీ గ్రంథాలయమునందున్న గ్రంథముల పట్టికను మీ గ్రంథాలయముయొక్క నిబంధనలను అచ్చువేసియున్నయెడల వానినిగూడ ఇందుతో పంపవలెను. ఈ గ్రంథాలయముయొక్క సంగ్రహచరిత్రనుగూడ వ్రాసి పంపునది. నిల్వసొమ్ము ఉన్నయెడల దానిని ఎటుల వినియోగించినది వ్రాయవలయును. స్వంతభవనము లున్న వాని ఫోటోగ్రాఫులు పంపవలెను. ఉపన్యాసముల నియ్యగల అర్హతగలవారు, అభిలాషగలవారు మీ గ్రామమందుగాని పరిసరములయందుగాని ఉన్న, వారి వివరములు వ్రాయవలెను. అట్టివారిని మీరు ఉపయోగించుకొనుచున్నారా? లేనియెడల ఎందుచేత?

